11_JULY_2024_SUNMAG 7/06 Kear 07/05/2024 5:55 PM Page 14



# చిన్న బడి చింతలేని బడి!

**రోజంతా బడిలోనే బంధించకుండా, పిల్లలపై హోమ్ వర్క్ భారం వేయకుండా.. కొట్టకుండా.. కనీసం తిట్టకుండా.. ఆడుతూపాడుతూ చదువు చెప్పే బడి ఉంటే బాగుండు అనుకోవడం ఇంతకుముందు అత్యాశే! కానీ, ఇకముందు కాదు. రాబోయే స్కూళ్ల కాన్సెప్ట్ అదే! చిన్న కుటుంబం చింత లేని కుటుంబం అన్నట్టుగా 'చిన్న బడి చింతలేని బడి' అంటున్నారు అమెరికన్లు. రేపు మనమూ దానికే జై కొట్టాల్సిందే!**

నతానియేల్‌ని కిండర్ గార్డెన్ స్కూల్లో చేర్పించారు. కొన్ని రోజుల తర్వాత బడిలో దింపగానే ఏడవడం మొదలుపెడుతున్నాడు. పాతిక మంది పిల్లల్లో తను మాత్రమే మారాం చేస్తున్నాడు. టీచర్ దారికి తేవడానికి ఎంత ప్రయత్నించినా నతానియేల్‌లో మార్పు రాలేదు. చివరికి బడికి పోనని మొండికేయడం మొదలుపెట్టాడు. వాళ్లమ్మ ఆ అబ్బాయిని ఈ ఏడాది మరో బడిలో చేర్పించింది. ఇప్పుడు సంతోషంగా స్కూల్‌కు వెళ్తున్నాడు. ఏడుగురు విద్యార్థుల మధ్య తన చదువు సంతోషంగా సాగిపోతున్నది. ఈ ఏడుగురూ ఒకే తరగతి విద్యార్థులు అనుకుంటే పొరపాటు. ఆ పాఠశాలలోని మొత్తం విద్యార్థుల సంఖ్య ఇది. సాధారణ పాఠశాలలకు భిన్నంగా అతి తక్కువ మంది విద్యార్థులతో ప్రతి విద్యార్థి ప్రవర్తన, అభ్యసనను పరిశీలించే వెసులుబాటు ఉండేలా ఆ పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఆ బడిలో పాఠ్యాంశాలు నతానియేల్‌కి అర్థమయ్యేలా టీచర్ చెబుతుంది. తనూ సులభంగా నేర్చుకుంటున్నాడు. తనలో వెనుకబడ్డాననే భయం పోయింది. అందరిలా చదువుకోగలననే ధైర్యం వచ్చింది.

### ఆటపాటల చదువు

నతానియేల్ చేరిన కింగ్‌డమ్ సీడ్ క్రిస్టియన్ అకాడమీలో విద్యార్థికి చదువు భారంగా ఉండదు. టీచర్లు ఒకరోజు చర్చికి తీసుకుపోయి అక్కడ చిన్న సమావేశం ఏర్పాటుచేసి విద్యార్థులకు పాఠాలు చెప్పారు.

**జార్జియా రాష్ట్రంలోని లిల్‌బర్న్‌లో ఉన్న చాయిస్ ప్రిపరేటరీ అకాడమీలో చదువుకుంటున్న ఏడో తరగతి విద్యార్థి**



కొత్త ప్రదేశం కావడం వల్ల విద్యార్థులు సంతోషంగా ఉన్నారు. పాఠాలతోపాటు కొత్త పరిసరాల గురించి తెలుసుకుని ఇంటికి వచ్చాడు. మరొక రోజు తెలిసిన వాళ్లింటికి తీసుకువెళ్లి ఇంకో పాఠం చెప్పారు. ఇలా కొత్త పరిసరాలే కాదు కొత్తకొత్త వ్యక్తుల్నీ కలుస్తూ సరదాగా పాఠాలు నేర్చుకుంటున్నాడు. బడికి పోనని హఠం చేయడం లేదు. చదువుల్లో వెనుకబడి ఉన్నానన్న బెంగా లేదు. నతానియేల్ వాళ్లమ్మ బాధ తీరింది. ఆ అబ్బాయి మాత్రమే కాదు చాలామంది చిన్నారులు అమెరికాలో ఇలా చిన్న బడుల్లోనే పెద్ద చదువులు చదివేందుకు సిద్ధమవుతున్నారు. కింగ్‌డమ్ సీడ్ క్రిస్టియన్ అకాడమీ లాంటి స్కూళ్లు అమెరికాలో పెరిగిపోతున్నాయి.

### మైక్రో స్కూల్స్‌కి మైక్రో ఫైనాన్స్

పిల్లల ప్రవర్తన, నేర్చుకునే పద్ధతులు ఒకే విధంగా